## “గిడుగు రామమూర్తి పంతులు జయంతి ఉత్సవం” సందర్భంగా

## “దేశ భాషలందు తెలుగు లెస్స ” అను అంశంపై సదస్సు

28th ఆగస్టు, 2019

# తెలుగు విభాగం



Inviting the Guests by Sri S. Sivaiah Nayak, Lecturer in Telugu




Dr. V. Narayana Rao, Principal being honoured with a bouquet




Dr. Gumma Sambasiva Rao, Former Prof. in Telugu, Andhra Loyola College, Vijayawada



Prayer



Presidential Remarks by Dr. V. Narayana Rao, Principal





Speech by Dr. Gumma Sambasiva Rao





Students at the Programme




Felicitation to the Resource Person

“గిడుగు రామమూర్తి పంతులు జయంతి ఉత్సవం” సందర్భంగా

“దేశ భాషలందు తెలుగు లెస్స” అను అంశంపై సదస్సు

28th ఆగస్టు, 2019

## తెలుగు విభాగం

## నివేదిక

గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు విభాగము వారు "దేశ భాష లందు తెలుగు లెస్స" అను అంశము మీద సదస్సును *28th* ఆగస్టు, *2019* నాడు వివేకానంద సెమినార్ హాల్ నందు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా డా. గుమ్మా సాంబశివ రావు గారు, సభాధ్యక్షులుగా డా. వి. నారాయణ రావు గారు పాల్గొన్నారు. ప్రపంచములో ఏ భాషకు లేని అనేక విశిష్టతలు తెలుగు భాషకు మాత్రమే ఉన్నాయన్నారు. పద్యం అనేక ప్రక్రియతో పాటుగా అనేక సాహితీ ప్రక్రియలు తెలుగు బాషలోనే కన్పిస్తాయి.

గేయానికి, పద్యానికి తెలుగు భాష ఒదిగినంతగా మరే భాష ఒదిగాడు. అందుకే తెలుగు భాషను అజంతా భాష అంటారు. విదేశీయులు తెలుగు భాషను పొగిడినంతగా ప్రపంచములో ఏ భాషను ప్రశంసించిన దాఖలాలు లేవన్నారు. అందుకే తెలుగును "ఇటాలియన్ అఫ్ ది ఈస్ట్" అంటారు.

దేశంలో తమిళులకు ఉన్నంతగా భాషాభిమానం మరే రాష్ట్ర ప్రజలకు లేదన్నారు. మాతృ భాషను ప్రేమించినవాడు, అందులో పట్టు సాధించినవారు ఏ రంగంలోనైనా విజయాన్ని సాధిస్తారన్నారు. తెలుగు వెలుగు కోసం అందరు కృషి చేయాలనీ, అప్పుడే తెలుగు బాషా వెలుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డా.వి. నారాయణ రావు గారు అన్నారు. "మాతృ బాషా తల్లి పాలవంటిది" పరభాషా డబ్బా పాలవంటిది అని తెలియజేసారు.

# INVITATION

## ఆహ్వానము

అందరికీ హృదయ పూర్వక ఆహ్వానము

"గిడుగు రామమూర్తి పంతులు జయంతి ఉత్సవం" సందర్భంగా

**"దేశ భాషలందు తెలుగు లెస్స" అను అంశంపై సదస్సు**

28న ఆగస్టు, 2019 (బుధవారము) @ సా॥04.30

**వేదిక: వివేకానంద సెమినార్ హాల్**

<u>ముఖ్య అతిధి</u>

డా. గుమ్మా సాంబశివ రావు

విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు, ఆంధ్ర లయోలా కళాశాల, విజయవాడ

<u>సభాధ్యక్షులు</u>

డా. వి. నారాయణ రావు

ప్రిన్సిపాల్, కె. బి. యన్. కళాశాల

<u>నిర్వహిస్తున్న వారు</u>

**తెలుగు విభాగం**

ISO 9001:2015 NAAC 'A' GRADE IN CYCLE 3

**కాకరపర్తి భావనారాయణ కళాశాల (స్వయంప్రతిపత్తి)**

**కొత్తపేట, విజయవాడ**

## NEWSPAPER CLIPPINGS

గురువారం 29 ఆగస్టు 2019

**ధర్నాను జయప్రదం చేయాలని ప్రదర్శన**

**అజిత్‌సింగ్‌నగర్:** ఇసుక కొరత నివారించాలని డిమాండ్ చేస్తూ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ వాంబేకాలనీలో కార్మికులు ద్విచక్రవాహన ర్యాలీ బుధవారం నిర్వహించారు.

# విజయవాడ పశ్చిమ

# మాతృభాషను ప్రేమిస్తే విజయం మీదే

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** ప్రపంచంలోనే తెలుగు భాష వైభవం అమోఘమని ప్రముఖ సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ''తెలుగు భాష-విశిష్టత'' అనే అంశంపై బుధవారం సాయంత్రం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ భాషకు లేని అనేకమైన విశిష్టతలు తెలుగు భాషకు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. పద్యం అనే ప్రక్రియతో పాటుగా అనేక సాహితీ ప్రక్రియలు తెలుగు భాషలోనే కనిపిస్తాయని వివరించారు. గేయానికి, పద్యానికి తెలుగు భాష ఒదిగినంతగా మరే భాష ఒదగదన్నారు. ప్రపంచంలోనే అనేక మంది తెలుగేతరులు సైతం తెలుగు భాషపై అధ్యయనం చేసి దీనిలో మాధుర్యానికి పులకించిపోతున్నారని వివరించారు.



మాట్లాడుతున్న సాహితీవేత్త సాంబశివరావు



సదస్సుకు హాజరైన విద్యార్థులు

విదేశీయులు తెలుగు భాషను పొగిడినట్లుగా ప్రపంచంలో ఏ భాషను ప్రశంసించిన దాఖలాలు లేవన్నారు. కర్నాటక సంగీతంలో సుప్రసిద్ధుడైన త్యాగరాజు తన కీర్తనలను తెలుగులోనే రాశాడని అన్నారు. ఆ కీర్తనలను తమిళలు తమ భాషలోకి తర్జుమా చేసినా మాధ్యురం లేక తిరిగి తెలుగులోనే ఆలపిస్తున్నారని చెప్పారు. మాతృ భాషను ప్రేమించిన వారు, అందులో పట్టు సాధించిన వారు ఏ రంగంలోనైనా విజయాన్ని అందుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నారాయణరావు, తెలుగు విభాగ అధ్యాపకులు జేవీ చలపతిరావు, శివయ్యానాయక్, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

---

# విజయవాడ వెస్ట్ 7

# మాతృభాషాభిమానం పెరగాలి

వన్‌టౌన్ : మాతృభాషపై అభిమానం పెరిగినప్పుడే తెలుగు భాష మరింత కాలం మనుగడ సాగిస్తుందని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు అన్నారు. గురువారం తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేబీఎన్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో 'తెలుగు భాష – విశిష్టత' అంశంపై బుధవారం ఆ కళాశాల ప్రాంగణంలో సదస్సు నిర్వహించారు. డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచంలో ఏ భాషకూ లేని అనేక విశిష్టతలు తెలుగు భాషకు మాత్రమే ఉన్నాయన్నారు. గేయానికి, పద్యానికి తెలుగు భాష ఒదిగినంతగా మరే భాష ఒదగదన్నారు. ప్రపంచంలోనే అనేక మంది తెలుగేతరులు సైతం తెలుగు భాషపై అధ్యయనం చేసి దీనిలో మాధుర్యానికి పులకించిపోయారన్నారు. విదేశీయులు తెలుగు భాషను పొడిగినంతగా ప్రపంచంలో ఏ భాషను ప్రశంసించిన దాఖలాలు లేవన్నారు. కర్నాటక సంగీతంలో సుప్రసిద్ధుడైన త్యాగరాజు తెలుగులోనే తన కీర్తనలను రాశారన్నారు. ఆ కీర్తనలను తమిళులు తమ భాషలోకి తర్జుమా చేసినా దానిలో మాధుర్యం లేక తిరిగి తెలుగులోనే ఆలపించటం మొదలు పెట్టారన్నారు. దేశంలో తమిళులకున్నంతగా భాషాభిమానం మరే ఏ రాష్ట్ర ప్రజలకు లేదన్నారు. మాతృభాషను ప్రేమించినవారు, అందులో పట్టు సాధించిన వారు ఏ రంగంలోనైనా విజయాన్ని అందుకుంటారన్నారు. తెలుగు వ్యవహారిక భాషోద్యమానికి నాయకత్వం వహించిన గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారాయణరావు మాట్లాడుతూ తెలుగు భాషలో ఉన్న మాధుర్యం మరే తర భాషలోనూ లేదన్నారు. తెలుగులో పట్టు సాధించిన వారికి ఇతర భాషలను నేర్చుకోవటం తేలికవుతుందన్నారు. కార్యక్రమంలో తెలుగు విభాగ అధ్యాపకులు డాక్టర్ జే.వీ.చలపతిరావు, ఎస్.శివయ్యనాయక్, డాక్టర్ నాగరాజు, వై.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ గుమ్మా సాంబశివరావు




మాట్లాడుతున్న డాక్టర్ గుమ్మా సాంబశివరావు, హాజరైన విద్యార్థులు

# తెలుగు భాషా వైభవం అమోఘం

- ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు
- కేబీఎన్‌లో తెలుగు భాషా దినోత్సవం

వన్‌టౌన్, అగస్టు 28 : ప్రపంచంలోనే ... అతిథిగా హాజరైన డాక్టర్ గుమ్మా ... ప్రపంచంలో ఏ భాషను ప్రశంసించిన ... జరుపుకుంటున్నామన్నారు. సభకు అధ్యక్షత ...

# తెలుగు భాషా వైభవం

## ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్

ప్రపంచంలోనే తెలుగు భాషా వైభవం అమోఘమని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు అన్నారు. గురువారం తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని వన్‌టౌన్‌లోని కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో 'తెలుగు భాష - విశిష్టత' అంశంపై బుధవారం సాయంత్రం ఆ కళాశాల ప్రాంగణంలో సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచంలో ఏ భాషకూ లేని అనేక విశిష్టతలు తెలుగు భాషకు మాత్రమే ఉన్నాయన్నారు. పద్యం అనే ప్రక్రియతో పాటుగా అనేక సాహితీ ప్రక్రియలు తెలుగు భాషలోనే కనిపిస్తాయన్నారు. గేయానికి, పద్యానికి తెలుగు భాష ఒదిగినంత మారే భాష ఒదగదన్నారు. విదేశీయులు తెలుగు భాషను పొడిగినంతగా ప్రపంచంలో



సదస్సులో మాట్లాడుతున్న సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు, కళాశాల యాజమాన్యం

ఏ భాషను ప్రశంసించిన దాఖలాలు లేవన్నారు. కర్నాటక సంగీతంలో సుప్రసిద్ధుడైన త్యాగరాజు తెలుగులోనే తన కీర్తనలను రాశారన్నారు. ఈ కీర్తనలను తమిళులు తమ భాషలోకి తర్జుమా చేసినా దానిలో మాధుర్యం లేక తిరిగి తెలుగులోనే ఆలపించటం మొదలు పెట్టారన్నారు. తెలుగు వ్యవహారిక భాషోద్యమానికి నాయకత్వం వహించిన గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా



సదస్సులో పాల్గొన్న కళాశాల విద్యార్థులు

జరుపుకుంటున్నామన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ తెలుగు వెలుగు కోసం అందరూ కృషి చేయాలన్నారు. తెలుగు భాషలో ఉన్న మాధుర్యం మరే ఇతర భాషలోనూ లేదన్నారు. తెలుగులో పట్టు సాధించిన వారికి ఇతర భాషలను నేర్చుకోవటం తేలికవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగ అధ్యాపకులు డాక్టర్ జె.వి. చలపతిరావు, ఎస్. శివయ్య నాయక్, డాక్టర్ నాగరాజు, వై. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ గురువారం, 29 ఆగస్టు 2019

విజయవాడ పశ్చిమ



చిట్టినగర్, భవానీపురం, వన్‌టౌన్, పశ్చిమ ప్రతినిధి



ఎమ్మెల్యే డైరీ

దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు గురువారం బ్రాహ్మణవీధి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండరు.

# తెలుగు భాష వైభవం అమోఘం

- కేబీఎన్‌లో తెలుగు భాషా దినోత్సవ ఉత్సవాల్లో గుమ్మా సాంబశివరావు

వన్‌టౌన్, ఆగస్టు 28 (ప్రభన్యూస్): ప్రపంచంలోనే తెలుగు భాషా వైభవం అమోఘమని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాతబస్తీలోని కేబీయన్ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాష - విశిష్టత అనే అంశంపై బుధవారం సాయంత్రం సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచంలో ఏ భాషకూ లేని అనేక విశిష్టతలు తెలుగు భాషకు మాత్రమే ఉన్నాయన్నారు. పద్యం అనే ప్రక్రియతో పాటుగా అనేక సాహితీ ప్రక్రియలు తెలుగు భాషలోనే కనిపిస్తాయన్నారు. గేయానికి, పద్యానికి తెలుగు భాష ఒదిగినంతగా మరే భాష ఒదగదన్నారు. ప్రపంచంలోనే అనేక మంది తెలుగేతరులు సైతం తెలుగు భాషపై అధ్యయనం చేసి దీనిలో మాధుర్యానికి పులకించిపోయారన్నారు. విదేశీయులు తెలుగు భాషను పొగిడినంతగా ప్రపంచంలో ఏ భాషను



మాట్లాడుతున్న డాక్టర్ గుమ్మా సాంబశివరావు



పాల్గొన్న విద్యార్థులు

ప్రశంసించిన దాఖలాలు లేవన్నారు. కర్నాటక సంగీతంలో సుప్రసిద్ధుడైన త్యాగరాజు తెలుగులోనే తన కీర్తనలను రాశారన్నారు. ఆ కీర్తనలను తమిళులు తమ భాషలోకి తర్జుమా చేసినా దానిలోని మాధుర్యం లేక తిరిగి తెలుగులోనే ఆలపించటం మొదలు పెట్టారన్నారు.

దేశంలో తమిళులకు న్నంతగా భాషాభిమానం మరే ఏ రాష్ట్ర ప్రజలకు లేదన్నారు. మాతృభాషను ప్రేమించిన వారు, అందులో పట్టు సాధించిన వారు ఏ రంగంలోనైనా విజ యాన్ని అందుకుంటారన్నారు. తెలుగు వ్యవహారిక భాషోద్యమానికి నాయు కత్వం వహించిన గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ తెలుగు వెలుగు కోసం అందరూ కృషి చేయాలన్నారు. తెలుగు భాషలో ఉన్న మాధుర్యం మరేఇతర భాషలోను లేదన్నారు. తెలుగులో పట్టు సాధించిన వారికి ఇతర భాషలను నేర్చుకోవటం తేలికవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగ అధ్యాపకులు డాక్టర్ జేవి. చలపతిరావు, ఎస్. శివయ్యనాయక్, డాక్టర్ నాగరాజు, వై. రమేష్ తదితరులు పాల్గొన్నారు.